# బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**యాలాల మార్చి 12,ప్రభాతవార్త :**
బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాస్నం గ్రామ శివారులో చోటు చేసుకుంది.యాలాల ఎస్.ఐ.శంకర్ కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...రాస్నం గ్రామానికి చెందినఖానాపురం యాదమ్మ(38)కు ఇంట్లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి,ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆమె గ్రామ సమీపంలోని తమ పొలం దగ్గర ఉన్న మంచినీటి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.గ్రామస్తులు కుటీంభీకులు శవాన్ని బావిలోంచి తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

## -తొలిరోజు ఉపవాస దీక్ష విరమణ



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి

**కడ్తాల్,మార్చి 12 ప్రభాతవార్త :**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీ మణులకు స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసము ఉపవాస దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ముస్లిం సోదరుల మొదటిరోజు ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) సందర్భంగా కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో పాత మజీద్ (మజీద్ ఖుబా) కొత్త మజీద్ దగ్గర స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మిళిత సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ, ముస్లింలు సోదరభావం కలిగి ఉండాలని సర్పంచ్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మసీదుల దగ్గర ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులతో తొలిరోజు ఉపవాస దీక్ష విరమింపజేశారు. అదేవిధంగా పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల సౌకర్యార్థం రంజాన్ మాసం పొడవునా మజీదులో చల్లటి సురక్షితమైన మంచినీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దలు మోలిసాబ్, అబ్దుల్ రవూఫ్, కో ఆప్షన్ సభ్యులు జానిమియా, జహంగీర్ బాబా, సీనియర్ నాయకులు జహంగీర్ అలీ, జావేద్, ఇర్షద్, ఇమ్రాన్, సులేమాన్, నాయకులు రామచంద్రయ్య, వెంకటేష్, బిక్షపతి, మహేష్, చెన్నయ్య, సురేష్, బాబులు, ఎర్రోళ్ల యాదయ్య, రాజు పాల్గొన్నారు.

# 18న పాత వస్తువులు వేలం పాట

## -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్,మార్చి 12, ప్రభాతవార్త :**
జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో పనికిరాని, పాత, చెడిపోయిన, సర్వీస్ అయిపోయిన వస్తువులను ఈ నెల 18న పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట వేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. ఈ వేలంపాట లో పాల్గొనాలనుకొనేవారు 18న ఉదయం 10.30 గంటలకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో హాజరు అయ్యి ఇట్టి వేలంపాటలో పాల్గొనాలని ఎస్పీ సూచించారు. ఇతన వివరాలకుజిల్లా అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, 8712670012, ఏఆర్ డీఎస్పీ వీరేషం సెల్ నెంబర్ 8712670019 కు గాని ఆర్ఐ అంజాత్ పాషా 8712670028 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చని సూచించారు.

# ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



వీడియో కాన్ఫరెన్సు ను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,మార్చి 12, ప్రభాతవార్త :**
పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18-19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షించి జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, రా ఎన్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని, ఎన్నికల షెడ్యుల్ కు పెండింగ్లో ఉన్న ఫామ్స్ అన్నియు పూర్తి చేయాలనీ అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని నోడల్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరె న్సలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యానాయక్, ఆర్‌డీఓ విజయకుమారి, శ్రీనివాసులు ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు



ఈవీఎంల అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్

**కొడంగల్,మార్చి 12ప్రభాతవార్త**
ఈనెల 28న నిర్వహించే మహబుబ్‌నగర్ స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తహశీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో ఈవీఎం,వీవీ ప్యాడ్ మిషన్లపై అవగాహన కల్పించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతు కొడంగల్,కొడంగల్ పట్టణం,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లో మొత్తం 55 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో ఓటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డీటీ సురేష్,శివకుమార్ పాల్గొన్నారు.

# ఎంపి ఎన్నికల నిర్వహణకు సన్నద్దం కావాలి

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

## -కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## -ఏక్షణానైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చు..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు,తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 12, ప్రభాతవార్త**
పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణకు అధికారులంత సన్నద్దం కావాలని, ఏక్షణాన్ననైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చని, ఎన్నికలకు సిద్దంగ ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. మంగళవారం సాయంత్రం జిల్లాల కలెక్టర్లు, అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో నగర కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నుంచి ఏక్షణానైనా ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావచ్చని ఎన్నికల నిర్వాహణకు అన్ని విధాలుగ అధికారులు సిద్దంగ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు, చేర్పులు,మార్పులకు సంబంధించి ధరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18-19వయస్సు కల్గిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించటం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ మోడల్ పిఎస్‌ల ఏర్పాటు, మృతి చెందిన ఓటర్ల, వలసవెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించటం ఈవిఎం మిషన్ల రాండమైజేషన్, భద్రతా అంశాలపై పలు అంశాలపై ఆయన సమీక్షించారు. గత ఎన్నికల ఎన్నికల సందర్భంగ జరిగిన అవాంఛనీయ సంఘటనలు పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అత్యంత సమస్మాతక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించి వాటి వివరాలను పంపాలన్నారు. సిబ్బందిని ఇప్పటికే నియమిస్తే శనివారం మొదటి ర్యాండమైజేషన్ చేపట్టాలన్నారు. ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడ ఒకే రోజున, ఒకే సమయంలో చేపట్టాలన్నారు. సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫిర్యాదులకు ఆస్కారం ఉండకూడదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపి బీఆర్ఎస్ టికెట్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఖరారు

## -బిజెపి, బిఆర్ఎస్ టికెట్లు బిసిలకు
## -మరీ కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కనుందో..?



మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ టికెట్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఖరారు చేసిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి నుంచి ఎంపిగా పోటీ చేయటానికి బిఆర్ఎస్ టికెట్‌ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఖరారు చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజునే మల్కాజ్‌గిరి ఎంపిగా పోటీ చేయటానికి పోటీకి బిఆర్ఎస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిఆర్ఎస్ అధిష్టానం మల్కాజ్‌గిరి నుంచి శంభీపూర్ రాజును దింపటం చర్చనీయాంశంగ మారింది. మల్కాజ్‌గిరి ఎంపిగా మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ టికెట్‌తో పోటీ చేస్తారని జోరుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. మల్కాజ్‌గిరి నుంచి తాము పోటీ చేయటం లేదని అధిష్టానంకు మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డిలు కలిసి స్పష్టం చేయటంతో ఎట్టకేలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేశారని చెప్పవచ్చు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్, ఎల్‌బినగర్ ఉన్నాయి. సుమారు 37లక్షల మంది వరకు ఓటర్లు ఉండి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అతిపెద్ద నియోజకవర్గం కావటంతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేసినట్లు స్పష్టం అవుతుంది. మల్కాజ్‌గిరి నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు బిజెపి టికెట్ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నందున మల్కాజ్‌గిరి ఎంపి స్థానాన్ని కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఇక బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఇరువురు కూడ బిసి అభ్యర్థులను రంగంలోకి దింపుతుండటంతో ప్రత్యేకతను చాటుతుందని చెప్పవచ్చు. మల్కాజ్‌గిరి సిట్టింగ్ ఎంపిగా ప్రస్తుత సిఎం ఎ.రేవంత్‌రెడ్డి కొనసాగిన సంగతి తెలిసిందే. ఇక కాంగ్రెస్ పార్టీ కూడ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునే దిశలో కాంగ్రెస్ అభ్యర్థిని బరిలోకి దింపటానికి కసరత్తులు జరుగుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి మల్కాజ్‌గిరి టికెట్ మరీ ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే మరీ.. నగర పరిసరాలతో మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గం పరిధి ఉండటంతో ఏది ఏమైనా మల్కాజ్‌గిరి ఎంపి స్థానంపై అందరి దృష్టిని సారించినట్లు చెప్పవచ్చు.

# ఎంసిపల్లి మండలానికి అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు

## -ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు
## -మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్



ఎంసిపల్లి మండలానికి కోటి రూపాయల నిదుల మంజూరు ఉత్తర్వులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌కు అందజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండలానికి పలు అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్ నిధులు కోటి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్‌కు నిధుల మంజూరు ఉత్తర్వుల పత్రాన్ని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అందజేశారు. మూడుచింతలపల్లి మండలంలో రోడ్లు, డ్రైనేజీల, ఇతర నిర్మాణ, ప్రజా అవసర పనుల కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబు నిధుల మంజూరు ఉత్తర్వుల పత్రాన్ని ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగ మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ ఎంసిపల్లి మండలానికి నిధులు కోటి రూపాయలు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో మంజూరు కావటం అభినందనీయమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి, ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబుకు, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ వారికి దన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఎంసిపల్లి మండలానికి కోటి రూపాయలు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసి ఉత్తర్వులు కూడ జారీ చేసినందుకు ఆయన ప్రత్యేకంగ దన్యవాదాలు తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొత్తూర్, మార్చి 12, ప్రభాతవార్త :**
గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తూర మండలంలోని నాట్కో కంపెనీ ఎన్‌హెచ్ 44 జంక్షన్ వద్ద సుమారు తెల్లవారు జామున 5గంటల సమయంలో బిక్షపతి(67) రిటైర్డ్ ఎంప్లాయి శంషాబాద్ రాళ్లగూడ గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అతనికి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు.

# ఫార్మా విలేజ్ వద్దంటూ ప్రజాభవన్‌కు రైతులు

## -ప్రగతిభవన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐఏఎస్ దివ్యకు వినతిపత్రం అందజేత



ఐఏఎస్ దివ్యకు వినతిపత్రంను అందిస్తున్న రైతులు.

**బొంరాస్‌పేట్,మార్చి12,ప్రభాతవార్త :**
దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల,హకీంపేట్, పోలేపల్లి,పులిచెర్లతాండ గ్రామాలకు చెందిన రైతులు,గ్రామాప్రజలు ఫార్మావిలేజ్ మాకు వద్దంటూ మంగళవారం హైదరాబాద్‌లోని మహత్మజ్యోతి పూలే ప్రజాభవన్‌కు తరలివెళ్లారు.అక్కడ ప్రజాభవన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐఏఎస్ దివ్యకి రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 3గ్రామాల పరిధిలో 1274 ఎకరాల భూమి సర్వే చేయడం జరుగుతుందని ఈ భూములను ఎన్నో సంవత్సరాలుగా మా పూర్వీకులు సాగుచేసుకుంటూ వాటిపై జీవనం కొనసాగించారు.ఇప్పుడు అవే భూములను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నమని ఫార్మా విలేజ్ కోసం తమ భూములను తీసుకోని రైతుల పొట్టకొట్టోదని తమ భూములను కోల్పోవడంతో జీవనం భారంగా మారుతుందని అందుకు భూములు ఇచ్చేదిలేదని రైతులు అన్నారు.రాత్రి సమయాలలో డ్రోన్‌లు తమ గ్రామాలపై తిరుగుతున్నాయని ఈ విషయంను అధికారుల దృష్టికి తీసుకెళ్లాడం జరిగిందని,ఈ భూమి సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడానికి ప్రజాభవన్‌కు రావడం జరిగిందని రైతులు తెలిపారు.ఫార్మా కంపెనీల ఏర్పాటు వలన పరిసరాలు ,నీరు,గాలి కాలుష్యం ఏర్పాడి ఉన్న భూములు పంటలు పండవన్నారు.ఇక్కడున్న రైతులు ఇతం ప్రాంతాలకు వలసలు వెళ్ళే ప్రమాదం ఏర్పాడుతుందన్నారు.ఫార్మా కంపెనీలు తప్ప వేరే ఇతర కంపెనీలను ఏర్పాటుచేసి ఇక్కడి యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. ఈ విషయంను సీఎం దృష్టికి తీసుకెళ్ళి మాకు న్యాయం జరిగేవిధంగా చూడాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో పోలేపల్లి,హకీంపేట్, లగచర్ల,పులిచెర్లతాండ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు రూ.2.93 కోట్లు నిధులు కేటాయింపు



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతివార్డుకు రూ.10 లక్షల చొప్పున కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ పావని యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ప్రజాసమస్యలపై పాలకవర్గం, అధికారులు చర్చించి అవసరమైన పనులు చేపట్టేందుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రతి వార్డుకు రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.1.80 కోట్లు సాధారణ నిధుల నుంచి కేటాయించి అవసరమైన పనులు చేయాలని నిర్ణయించారు. నీటి పైపులైను మరమ్మత్తులకు రూ.20 లక్షలు, డ్రైనేజీ మరమ్మత్తులకు రూ.10 లక్షలు, ప్యాచ్‌వర్క్‌కు రూ.10 లక్షలు, జెట్టింగ్ యంత్రం కొనుగోలుకు రూ.50 లక్షలు, బకెట్ మెషిన్ ఎంగేజ్‌కు రూ.5 లక్షలు, ఇతర పనులకు కలిపి మొత్తం రూ.2.93 కోట్లు కేటాయిస్తూ తీర్మాణం చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావనియాదవ్ మాట్లాడుతూ ఘట్‌కేసర్‌ను మోడల్‌సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తూ మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. డ్రైనేజీ, నీటి పైపులకు మరమ్మత్తులు వెంటనే చేసి సమస్యలు పరిష్కరించాలని ఆమె తెలిపారు.

## ..పార్కు స్థలం నిర్లక్ష్యంపై కౌన్సిలర్ నిరసన..

11వ వార్డులోని ఎదులాబాద్‌రోడ్డు పక్కన వెంచర్‌లో పార్కుస్థలం ఆక్రమణకు యత్నిస్తున్నా కమీషనర్ చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ సమావేశంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.
ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ సాబేర్ ఆలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ, షేక్‌జహంగీర్, బండారి వసంత, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, బొట్టు అరుణ, పల్లె అరుణ, ఏఇ నరేశ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌ను వరించిన రీజియన్ అవార్డులు

**-ఆమనగల్లు క్లబ్‌కు 10 అవార్డులు**

**- క్లబ్ ఉత్తమ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లుగౌడ్**



అవార్డులను అందుకుంటున్న ఆమనగల్లు లయన్స్‌క్లబ్

**ఆమనగల్లు, మార్చి12, ప్రభాతవార్త:**
లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అందించిన సేవలకు పలు అవార్డులు లభించాయి. రీజియన్ స్థాయి కేటగిరీలో అవార్డులు ప్రకటించగా లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు పలు విభాగాల్లో అవార్డులు సాధించింది. రీజియన్ అవార్డులకు వివిధ ప్రాంతాలకు చెందిన లయన్స్‌క్లబ్‌లు పోటీపడ్డాయి. కాగా ఆమనగల్లు క్లబ్ చేసిన సేవలకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో అవార్డులు వరించాయి. ఉత్తమ క్లబ్ అధ్యక్షుడుగా యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఉత్తమ కార్యదర్శి కే. గోవర్ధన్‌రెడ్డి, ఉత్తమ కోశాధికారి కొరివి వెంకటయ్య, ఉత్తమ పీఆర్‌ఓ ఎంఏ పాషలు ఎన్నికయ్యారు. అలాగే ఉత్తమ పర్మినెంట్ ప్రాజెక్టు, ఉత్తమ మెగా హెల్త్ క్యాంపు, అన్న దానం, మీల్స్ అండ్ వీల్స్, రక్తదానం, ఉచిత కంటి పరీక్షా శిబిరం, క్యాలండ్ ఆఫ్ ఈవెంట్స్ సేవలకు అవార్డులు లభించాయి. లయన్స్‌క్లబ్ ఆఫ్ మల్లిపుల్ 320 గీతాంజలి రీజియన్-3 సమావేశం హైదరాబాద్‌లోని కర్మన్‌ఘట్ ఏపీఆర్ గార్డెన్స్‌లో రీజియన్ చైర్‌పర్సన్ సాధుప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈమేరకు ప్రకటించిన అవార్డుల్లో వివిధ కేటాగిరీల్లో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లుకు 10 అవార్డులు వరించాయి. ఉత్తమ అవార్డులు వరించడంతో ఆమనగల్లు క్లబ్ సంతోషం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో సందడి నరేందర్‌రెడ్డి, హరినారాయణ, కోటేశ్వరరావు, మహేందర్‌కుమార్‌రెడ్డి, చెన్నకిషన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రఘు, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, పాష, కండె ఓంకారం, అంజయ్య, జూలూరి రమేశ్, బండెల రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, నటరాజ్‌యాదయ్య, మనోహర్, గుర్రం కేశవులు, వెంకటేశ్, గంప శ్రీనివాసులు, కె.రాంరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రంజాన్ మాసంలో పోలీసులు సహకరించాలి




సీఐకు వినతిపత్రాన్ని అందిస్తున్న ఎంఐఎం పార్టీ నాయకులు

**కొడంగల్,మార్చి 12 ప్రభాతవార్త**
ముస్లీం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పోలీసులు సహకరించాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కీ. గుల్షన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సీఐ శ్రీధర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు నెలరోజు పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపడు తున్నందున నమాజ్‌కు వెళ్ళే సమయంలో వాహనాలను పోలీసులు అపరాదన్నారు. ఉపవాస దీక్షల సందర్భంగా హోటళ్ళకు రాత్రి 1గంట వరకు తెరిచి ఉంచేందుకు అనుమతించాలని కోరారు. రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హుస్సేన్, ముస్తాఫా, అజార్, అమీర్, రహీం, మహముద్ ఉన్నారు.

### ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు ఎస్‌డిఎఫ్ నుంచి రూ.15 లక్షలు మంజూరు

**-కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి హర్షం**

ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డులో మంచినీటి సరఫరా పైపులైనుకు రూ.15 లక్షలు మంజూరు అయ్యాయని కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 3వ వార్డులోని ఎదులాబాద్ రోడ్డు నుంచి దత్తాత్రేయకాలనీకి నీటి పైపులైను రూ.5 లక్షలు, పరమేశ్వరీనగర్, బ్యూటీనెస్ట్‌కాలనీ, లక్ష్మినగర్‌కాలనీకు నీటిసరఫరాకు రూ.5 లక్షలు, పుల్చెరుకుంట వద్ద కాలనీలో అంతర్గత నీటి పైపులైన్లు ఏర్పాటు చేసేందుకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ నిధులు మంజూరు చేశారని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధర్‌బాబు ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.10 కోట్లు కేటాయించారని వేసవికాలంలో పలు కాలనీల్లో నీటి పైపులైను అవసరమని విజ్ఞప్తి చేయగా ఎస్‌డిఎఫ్ 2023-24 ద్వారా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 3వ వార్డుకు రూ.15 లక్షలు మంజూరు చేస్తూ మేడ్చల్ జిల్లా సీపీఓ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి

**కడ్తాల్,మార్చి 12 ప్రభాతవార్త :**
కడ్తాల్ గ్రామ పంచాయతీలోని రెండవ వార్డుకు చెందిన భవాని రాములు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తమ విశాల దృక్పథంతో పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డితో కలిసి రూ. 8 వేల ఆర్థిక సహాయం స్థానిక ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ మనోధైర్యం చెబుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అనునిత్యం ప్రజలలో ఉంటానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం, ప్రజా సమస్యలు పరిష్కారం, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. మీ కుటుంబానికి ప్రభుత్వం అండ ఉంటుందని ప్రభుత్వ పరంగా కూడా ఆదుకుంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాంచందర్‌నాయక్, జాంగీర్ అలీ, మల్లేష్‌గౌడ్, యాదగిరిరెడ్డి, మల్లయ్య, బిక్షపతి, కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ రాజేష్, శ్రీకాంత్, భానుకిరణ్, ప్రవీణ్‌గౌడ్, గంజి చంద్రశేఖర్, మహేష్, శ్రీను, గణేష్, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

**చేవెళ్ల, మార్చి 12 ప్రభాతవార్త :** లూనా అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్, కేసారం మధ్యలో గల గ్లాస్ ఫ్యాక్టరీ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిదిలోని కందవాడ గ్రామానికి చెందిన కావలి యాదయ్య(55). మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో గల విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నారు. యాదయ్య గత 15 సంవత్సరాలుగా అందులోనే పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజుమాదిరిగానే కళాశాలలో విధులు ముగించుకుని లూనా (టిఎస్07హెచ్ పి8053)పై వస్తుండగా మార్గమధ్యలో మల్కాపూర్, కేసారం మధ్యలో గల గ్లాస్ ఫ్యాక్టరీ సమీపంలో లూనా అదుపు చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూముల కబ్జాపై తహసీల్దార్ ఉక్కుపాదం

**-హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత**

**-కబ్జాదారులు ఎవరైనా ఉపేక్షించేది లేదని తహసీల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరిక**




హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూలోని సర్వే నెంబర్ 151లో కబ్జాను తొలగించి ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేసిన తహసీల్దార్ గౌతమ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది



చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న సర్వే నెంబర్ 277లో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్, రెవెన్యూ సిబ్బందిపై దురుసుగా మాట్లాడుతూ దాడికి యత్నించిన కలగూరగంప యూట్యూబర్

**మొయినాబాద్, మార్చి 12 ప్రభాతవార్త:**
మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూలోని సర్వే నెంబర్ 151లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా ప్రహారీ గోడ నిర్మించారు. అక్రమ నిర్మాణం గురించి సమాచారం అందుకున్న తహసీల్దార్ గౌతమ్ కుమార్ తన సిబ్బందితో మంగళవారం కలిసి వెళ్లి ఆ నిర్మాణాన్ని జెసిబితో కూల్చివేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూములను రక్షించడానికి తాను ఇక్కడ ఉన్నానని, ఎవరైనా తమ విధులకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని కన్నెర్ర చేశారు. అలాగే మండలంలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 277లో అక్రమంగా ప్రభుత్వ భూమిలో చొరబడినట్లు సమాచారం అందుకుని అక్కడికి వెళ్లి ఆ భూమిని తన సిబ్బందితో పరిశీలించారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న తహసీల్దార్, సిబ్బందిని ఆ భూమి వద్ద ఉన్న కలగూరగంప అనే పేరుతో యూట్యూబ్ ఛానల్ నడిపిస్తున్న వారు అక్కడి ఇల్లు నిర్మించుకుని కాంపౌండ్ వాల్ ప్రభుత్వ భూమిలో నిర్మించారు. సర్వేయర్ ఆ భూమి సరిహద్దులు చెబుతుండగా ఆ యూట్యూబ్ ఛానల్ నడుపుతున్న వ్యక్తి వచ్చి తాను కబ్జా చేసానని ఎలా చెబుతారంటూ ఇష్టానుసారంగా దురుసుగా రెవెన్యూ అధికారులకు అడ్డుపడ్డాడు. రారా, ఒరేయ్ అంటూ మమ్మల్ని కబ్జా చేసావని అంటావా అని చెబుతూ తాము కూడా ప్రెస్ అని, లక్షల్లో వ్యూస్ ఉన్నాయని, తన తడాఖా ఏంటో చూపిస్తానని ఎమ్మార్వోతో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్‌పై అతను దాడికి ప్రయత్నించగా పోలీసులు, స్థానికులు జోక్యం చేసుకుని అతనిని పక్కకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడడం తన విధి అని అన్నారు. ఇలా తమ విధులకు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

# డెలివరీ సమయంలో పసిపాప మృతి

**వైద్యుల నిర్లక్ష్యమేనని బంధువుల ఆరోపణ**



మేడ్చల్‌లోని ప్రజ్ఞ ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త ః**
ప్రసూతిలో పసిపాప మృతి చెందిన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణానికి చెందిన సంకీర్తన గర్భం దాల్చిన సమయం నుండి పట్టణంలోని ప్రజ్ఞ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్నది. పురుటి నొప్పులు రావడంతో సోమవారం అదే ఆస్పత్రిలో చేరగా మంగళవారం మధ్యాహ్నం డెలివరీకి ఆపరేషన్ దియేటర్‌లోకి వైద్యులు తీసుకెళ్లి నార్మల్ డెలివరీ అవుతుందని చెప్పారు. సాయంత్రం 5 గంటల సమయంలో డెలివరీ క్రిటికల్‌గా మారిందని చెప్పి, కొద్ది సేపటికే పసిపాప కడుపులోనె చనిపోయిందని వైద్యులు చెప్పారు. దీంతో కోపోద్రేకులైన బంధువులు ఆస్పత్రి వద్ద రాత్రి వరకు ఆందోళన చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనె పాప చనిపోయిందని, అప్పటి వరకు బాగానె ఉందని చెప్పి చివరి క్షణంలో క్లిష్టంగా మారిందని చెప్పడంలో వారి వైఫల్యమేనని, సక్రమమైవైద్యం అందించలేదని బంధువులు ఆరోపించారు. పసిపాప ప్రాణాలు తీసిన ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా డెలివరీ సమయంలో ప్రేగులు అడ్డురావడంతో క్లిష్టంగా మారి పాప చనిపోయిందని వైద్యులు అంటున్నారు.

### ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త: పట్టణంలోని కైలసగిరి శివాలయం ఆవరణలో స్థాపించబడి శ్రీ అష్టోత్తర సహస్ర సాగ దేవత మందిరంలో 1008 నాగదేవత విగ్రహాల ప్రతిష్టాపన పూజాకార్యక్రమంలో భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహరాజ్ (అప్పగారు), సిద్దేశ్వర మహరాజ్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, ఆలయ కమిటి అధ్యక్షులు గోలేమాఆర్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షులు అల్లాడి వంశీకృష్ణ, గోడికే మహేందర్, ప్రధాన కార్యదర్శి గొల్ల భాస్కర్, కోశాధికారి అల్లాడి కృష్ణ, జహీరాబాద్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, మాచ్‌నూర్ వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### మామిడిలో పూత రాలకుండా చర్యలు చేపట్టాలి!

**జోగిపేట, మార్చి 12, ప్రభాతవార్త:** ప్రస్తుతం వేసవికావటంతో మామిడి పంటలో పూత రాలిపోతుందని, దీని నివారణకు చేపట్టాల్సిన పలు చర్యలను పండ్ల పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ సుచరిత వివరించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సును అందోలు డాకూరు రైతువేదికలో వ్యవసాయాధికారులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా మామిడిలో వివిధరకాల చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ శ్రీనివాస్ ఉష్ణోగ్రతలలో వచ్చే మార్పులవల్ల పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్దతుల గురించి, వరి పంటలో వచ్చే రెండు నెలలపాటు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో అందోలు వ్యవసాయశాఖ ఏడిఏ అరుణ, ఏవో అరుణ, ఉద్యాణవనాధికారి కీర్తిక్రిష్ణ, వ్యవసాయ విస్తిరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**-ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్**

**సంగారెడ్డి టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన హామిని అమలు చేయడంతో పాటు నూతన విద్యా విదానాన్ని రద్దు చేయాలి ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో అంబేద్కర్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ అధ్యక్షతన జిల్లా సదస్సును నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున బిజెపి మతాల పేరుతో రాజకీయాలు చేస్తోందని తప్పితే ప్రజలకు ఒరగబెట్టింది సూన్యమని విచారం వ్యక్తం చేశారు. విద్యారంగాన్ని బ్రష్టు పట్టించేలా కార్పోరేటర్లకు అప్పచెప్పే విధంగా జాతీయ విద్యా విధానాన్ని 2020ని తీసుకువాడం జరిగిందని, విద్యా విధానం మార్పు చేయాలంటే ప్రొఫెసర్లు, మేధావుల సలహాలు, సూచనలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కేంద్ర క్యాబినెట్ రాత్రికి రాత్రి దొంగ చాటున చర్యలు తీసుకోవడం సరికాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు అతివేల, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాహేష్, రమేష్, ఉపాధ్యక్షులు సతీష్ గర్ల్స్, కన్వీనర్ వాణి, కో-కన్వీనర్ సాక్షి, మాణిక్యం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, పాల్గొన్నారు.

### శ్రీవిద్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్య పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తోటి విద్యార్థులకు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలో బోధించారు.

## 9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**యాచారం మార్చి12,ప్రభాతవార్త :**
పక్కా సమాచరంతో పేకాట అడుతున్న తొమ్మిది మంది పేకాటరాయుళ్లను ఎస్‌ఓటి పోలీసులు సోమవారం రాత్రి పట్టుకొని యాచారం పోలీసులకు అప్పగించారు. సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ వెనకాల కోళ్ల ఫారంలో పేకాట అడుతున్న వారిని అరెస్టు చేశామన్నారు. అరెస్టయిన వారిలో దుగ్యాల మహేష్ (43), తర్కయంజాల్ గుర్రం రంజిత్ రెడ్డి (33), మొండి గౌరెల్లి ముత్యాల రాజు (39), ఇబ్రహీంపట్నం పబ్బల్ శ్రీనాథ్ (28), మేడిపల్లి పంది మైసయ్య (46) చర్ల పటేల్ గూడ ముదిరెడ్డి కొండల్ రెడ్డి (47) యాచారం జక్కు కరుణాకర్ రెడ్డి (47) ఇబ్రహీంపట్నం కొమ్మినేని నారాయణ (40), యాచారం కొలను శివారెడ్డి (27) మొండి గౌరెల్లి ఉన్నారు. వీరంతా పేకాట ఆడుతుండగా రూ.70 వేల నగదును 9 సెల్ ఫోనులను స్వాధీనం చేసుకుని వీరిపై కేసు ను నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### భార్యను ఎత్తుకెళ్లారు అంటూ.. భర్త పోలీసులకు ఫిర్యాదు

**ఆదిభట్ల మార్చి12,ప్రభాతవార్త :**
తన భార్యను ఎత్తుకెళ్లారంటూ భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదిభట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నాగర్‌కర్నూల్ జిల్లా జాకినాల్ పల్లికి చెందిన పోలే ప్రవీణ్ కుమార్, రాధిక ప్రేమ వివాహం చేసుకొని రావిరాల గ్రామలో అద్దెకు ఉంటున్నారు. వీరిద్దరూ కొద్ది రోజుల క్రితం కడ్తాల్‌లోని వీరభద్ర టెంపుల్‌లో ప్రేమ వివాహం చేసుకొని రావిరాలలో ప్రవీణ్ వాళ్ల అక్క ఉండడంతో అక్కడికి ఫిబ్రవరి 19వ తేదిన వచ్చి అద్దె ఇంట్లో ఉంటున్నారు. సోమవారం ప్రవీణ్ పని మీద బయటికి వెళ్లడంతో రాధికను ప్రవీణ్ వాళ్ల అక్క ఇంట్లో ఉంచారు. అయితే రాధిక వాళ్ల ఇంట్లో ఈ పెళ్లి ఇష్టం లేకపోవడంతో సోదరుడు ఏసు కారులో వచ్చి రాధికను బలవంతంగా లాక్కెళ్లారు. ఈ విషయంను ప్రవీణ్ వాళ్ల సోదరి ప్రవీణ్‌కి ఫోన్ చేసి తెలుపగా ప్రవీణ్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

**నాగల్‌గిద్ద, మార్చి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉపాధి హామి పనులపై ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 2022-2023 సంవత్సరంలో చేపట్టిన పనులపై జిల్లా అధికాలు ఎపిడి బాల్‌రాజ్, రాజు, మణికుమార్‌ల సమక్షంలో సమాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 31 గ్రామ పంచాయితీలు చేపట్టిన పనులపై అధికారులు క్షుణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్, ఏపిఓ మురళికృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు మచ్చేందర్, సోనేష్, సుధాకర్, విఠల్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ ఇళ్లను అర్హులకు అందించండి

**సంగారెడ్డి టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని హనుమాన్ గడ్డలో వృధాగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులకు కేటాయించాలని తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో వృధాగా ఉన్న ఇండ్లను పార్టీ పట్టణ కార్యదర్శి బాబానగర్ శివ, సభ్యులు రాజులతో కలిసి డబుల్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఏండు గడుస్తున్నాయని, లబ్దిదారులకు అందించకపోవడంతో ఇండ్లు ఖాళీగా ఉంటుండటంతో తలుపులు, కిటకీలు ఊడిపోయాయని, ఇండ్లు ముళ్ల పొదలు, చెత్తా చెదారంతో నిండుకుపోయాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని చంద్రమోహన్ డిమాండ్ చేశారు.

### మహిళ సభ్యులకు మద్దతుగా కార్యక్రమాలు

**శామీర్‌పేట మార్చి12,ప్రభాతవార్త :**
ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందిన బిట్స్ పిలానీ హైదరాబాద్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంకితభావంతో సాధికార వారోత్సవంగా ఆచరించుకుంటున్నట్లు ప్రకటించింది. క్యాంపస్‌లోని ఆచార్యులు, విద్యార్థులు, సిబ్బంది సముదాయంలోని మహిళా సహాయకుల కీలకమైన ప్రమేయం, సహకారంతో తన మహిళా సభ్యులను మద్దతుగా నిలిచే లక్ష్యంతో వివిధ కార్యకలాపాలను ప్రారంభించింది. విజయవంతంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాలకు పాలన విభాగం అడ్మినిస్ట్రేషన్ డీన్, ప్రొఫెసర్ యోగేశ్వరి, ఆమె బృందం నాయకత్వం వహించింది.

### రోడ్డు స్థలంలో గోడ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కోనిగూడలో రోడ్డును ఆక్రమించి గోడ నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు, ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్/చైర్‌పర్సన్‌లకు ఫిర్యాదు చేశారు. బొక్కోనిగూడలో రోడ్డులో మాధవరెడ్డి ఇళ్లు నిర్మాణం చేసుకొని రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ప్రహారిగోడ నిర్మించుకున్నారని దీంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉందని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఈ.జంగమ్మ, ఎం .పద్మ, ఈఎస్.రెడ్డి, ఈఎం.రెడ్డిలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వండి

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త**
అధికారం ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు ఇవ్వాలని శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు వై.నాగేశ్వర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి కనిపించని కాంగ్రెస్ నాయకులకు పెద్ద పీటవేస్తున్నారని, గత పదేళ్ల నుంచి కాంగ్రెస్ అధికారం లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశామని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి జెండా మోశామని, ఈ నెల 9వ తేదీన మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కొందరికి గుర్తింపు కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి ఏనాడు సరిగ్గా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయని నాయకులకు వేదికపై ఉండేలా చూడటం, సీనియర్ నాయకులు అని కూద చూడకుండ గుర్తింపును ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఈ విషయాన్ని గమనించాలని, కష్టపడ్డవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, కొందరు నాయకులు అధికారం వస్తేనే వచ్చె వారు ఉన్నారని, అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేసిన వారిని ముందుగా చూడాలన్నారు. మండల, జిల్లా స్థాయిలో కాంగ్రెస్‌లో పనిచేస్తే సీనియర్లుగా గుర్తించకపోవటం భాదకరంగా ఉందని వై.నాగేశ్వర్‌గౌడ్ అన్నారు.

### లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మొయినాబాద్, మార్చి 12 ప్రభాతవార్త:**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వికారాబాద్‌లో డిగ్రీ విద్యార్థినులకు బాటనీ, కామర్స్ బోధన కోసం పార్ట్ టైం ప్రాతిపదికన లెక్చరర్‌గా పని చేయుటకు ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని తెలిపారు. పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే బిఎస్‌సి (నర్సింగ్), జిఎన్ఎం అర్హత గల మహిళా అభ్యర్థులు హెల్త్ సూపర్‌వైజర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ నెల 14 సాయంత్రం 4 గంటలలోగా తోల్‌కట్ట సమీపంలోని ఎస్‌వి విద్యా సంస్థ క్యాంపస్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

### గురుకుల్‌కు ఎస్‌డిఎఫ్ నిధుల కేటాయింపుపై హర్షం

**-అదనపు తరగతుల నిర్మాణానికి రూ.1.50 కోట్లు**

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.1.50 కోట్లు మంజూరు చేస్తూ మేడ్చల్ జిల్లా ప్రణాళిక అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్ నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్‌డిఎఫ్) 2023-24కు సంబంధించి జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధర్ బాబు ద్వారా రూ.10 కోట్లు మంజూరు కాగా జిల్లా కలెక్టర్ గౌతమ్ సోమవారం పరిపాలన అనుమతి జారీ చేశారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయించగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల్ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మించేందకు రూ.1.50 కోట్లు మంజూరు చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించేందుకు రూ.50 లక్షలు కేటాయిస్తూ జిల్లా సీపీఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ మాట్లాడుతూ గురుకుల్ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేయగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ద్వారా కోటిన్నర రుపాయల ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త ః** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని మల్లికార్జున వెంచర్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారించిగా సుమారు 40 సంవత్సరాలు గల ఓ వ్యక్తి మృత దేహంగా గుర్తించారు. ఎండ వేడికి చనిపోయి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారన చేశారు. అతని వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా నిర్ధారించి మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

### తల్లీ బిడ్డల అదృశ్యం

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త ః** తల్లీ బిడ్డలు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందిపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చత్తీశ్‌ఘర్ రాష్ట్రానికి చెందిన రంబ, భూషన్ పటేల్ దంపతులు ఇద్దరు పిల్లలతో కలిసి మేడ్చల్ సమీపంలోని అత్వెల్లి గ్రామంలో నివాసముంటున్నారు. ఈ నెల 10న భూషన్ మేడ్చల్‌కు మార్కెట్‌కు వచ్చి సాయంత్రం ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో భార్య రంబ (30), పెద్ద కొడుకు ధానేశ్వర్ (4), చిన్న కొడుకు వీర్(2)లు కనపడలేదు. వారి గురించి పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకి లభించకపోవడంతో మంగళవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

# ప్రమాణ స్వీకారం చేసిన జహీరాబాద్ మార్కెట్ కమిటీ



ప్రమాణ స్వీకారం చేస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు

**జహీరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:**
జహీరాబాద్ మార్కెట్ కమిటి బాధ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మాజీ మంత్రి ఆగమ చంద్రశేఖర్ సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. వ్యవసాయ పాలక మండలి సభ్యులచే జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి చైర్మన్ ఆగమ సాయిచరణ్, వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు నరేస్‌గౌడ్, కిషన్ రాథోడ్, వంశీ రాజ్, సుజాత, జాఫర్, శేఖర్, అశోక్, అఖిల్ అహ్మద్, అమ్జద్ మియా, మల్లారెడ్డి, నర్సింహులు, శంకరప్పపాటిల్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆగమ సాయి చరణ్, వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి అన్నదాతకు అందేలా చేస్తూ మెరుగైన సేవలు అందించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తమ వంత సహకారం అందిస్తామన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను కాంగ్రెస్ నాయకులు, అభిమానులు జగమాలలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎస్ రాజు, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి అనిల్ బాబు, ఆయా మండలాల కాంగ్రెస అధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో పోలీసుల కవాతు



అన్నోజిగూడలో పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 12, ప్రభాతవార్త:**
పోచారం ఐటీ కారిడార్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, లక్ష్మీనర్సింహ కాలనీల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మల్కాజ్‌గిరి డీసీపీ, ఏసీపీ, ఆదేశాల మేరకు త్వరలో జరుగబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో ధైర్యం కల్గించడానికి పోలీసులు అన్నోజిగూడ వీధుల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు.

## అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షుని ఎన్నుకుంటున్న కమిటీ సభ్యులు

**కొత్తూర్, మార్చి 12, ప్రభాతవార్త :**
అంబేద్కర్ ఉత్సవ కమిటీలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కొత్తూర్ పురపాలిక పరిధిలోని ఎస్సీకాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా తిమ్మాపురం నాగేష్, ఉపాధ్యక్షులుగా కాశిగాని అనిల్‌కుమార్, గాలిగాని వినోద్‌కుమార్, జనరల్ సెక్రటరీ కరోళ్ల రవీందర్, జనరల్ సెక్రటరీ నాగని ప్రమోద్, సెక్రటరీ కరోళ్ల సురేందర్, తుప్పర శివకుమార్, క్యాషియర్‌గా జంగగళ్ల రంజిత్‌కుమార్, సోషల్ మీడియా ఆర్గనైజర్ తిమ్మాపూర్ కళ్యాణ్, గాలిగాని రాజేందర్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు తిమ్మాపూర్ నరేష్ మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంబేద్కర్ ఆశయ సాధనలో నడుస్తూ వక్తివంచనతో పనిచేస్తూ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. కమిటీ అభివృద్ధి కొరకు కమిటీ సభ్యుల సహకారం అందించాలన్నారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఓటు విలువపై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**షాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :**
ప్రజాస్వామ్యం, ఓటు విలువలపై అవగాహన కలిగి ఉండాలని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఓటు విలువ అనే అంశంపై విద్యార్థులకు మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యం, ఎన్నికలు, ఓటు హక్కు గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకే ఈ నమోన ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు, ఓటు హక్కు వినియోగించుకునే విధానం, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తదితర విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, జంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

### -సొసైటీ డైరెక్టర్ ఎస్.నారాయణ్‌రెడ్డి



జిల్లా డైరెక్టర్‌ను సన్మానిస్తున్న ఎస్.నారాయణ్‌రెడ్డి తదితరులు

**పెద్దేముల్, మార్చి 12, ప్రభాతవార్త:**
మత్స్య సహకార సంఘం అభివృద్ధికి ఆ సంఘం జిల్లా డైరెక్టర్ తెరువతి నర్సిములు కృషిచేయాలనిమండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయణ్‌రెడ్డి సూచించారు. ఇటీవల మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన మంబాపూర్ గ్రామానికి చెందిన తెరువటి నర్సిములును పార్టీ నాయకులు, గ్రామస్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయణ్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో తెరువటి నర్సిములు జిల్లా డైరెక్టర్‌గా ఎంపికకావడం అభినందనీయమని అన్నారు. ప్రజల ఆశీస్సులతో తెరువటి నర్సిములు మునుముందు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమానికి తమవంతు కృషిచేస్తామని అన్నారు. తెరువటి నర్సిములు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా డైరెక్టర్‌గా నియమించినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై అభిమానంతోజిల్లా డైరెక్టర్‌గా నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధక్రిష్ణరెడ్డి, యండి మైపూస్, తాడి అంజిలయ్య, చాపల వెంకటయ్య, శివారెడ్డి, పాండు, రాములు, రత్నం, ప్రేమ్, దస్థప్ప, లాలప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షనర్స్ సమస్యలపై తీర్మానాలు, ఏకగ్రీవ ఆమోదం

**- పెన్షనర్స్ జిల్లా కార్యవర్గ సమావేశం**

**- సమావేశానికి హాజరైన రాష్ట్ర పెన్షనర్స్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి.

**షాద్‌నగర్, మార్చి 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం షాద్‌నగర్ పట్టణ పరిధిలోని పెన్షనర్స్ భవనంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి పెన్షనర్స్ సమస్యలపై పలు తీర్మాణాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవ ఆమోదం తెలియజేశారు. అనతరం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ... పెన్షనర్స్ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, హెచ్‌ఎస్‌కు సంబంధించిన అంశాలను, పెండింగ్ సమస్యలను, డీఏలను, పీఆర్సీలో పెన్షనర్సకు రావాలిని పలు అంశాలకు సంబంధించి రిపోర్టులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా 186 జీఓ ప్రకారం ఈహెచ్‌ఎస్ వెంటనే అమలు చేయాలని సీఎంను కోరడం జరిగిందని ఆయన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సరాపు జగదీశ్వర్, కోశాధికారి తెల్లేశ్వరరావు, మల్కాజ్ గిరి, నల్గొండ జిల్లాల అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శంకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు దుగ్గు శేఖరయ్య, షాద్‌నగర్ యూనిట్ అధ్యఓఉలు రామారావు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కోశాధికారి పాండు, సత్యనారాయణ, నర్సింహులు, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఏఏ అమలు, ఉజ్వల గ్యాస్ తగ్గింపుపై హర్షం

**-ప్రధాని నరేంద్రమోదీకి క్షీరాభిషేకం**



ఘట్‌కేసర్‌లో ప్రధాని మోదీకి పాలాభిషేకం చేస్తున్న బిజెపి అధ్యక్షులు హనుమాన్ తదితరులు

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దేశప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ అన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి బిజెపి నాయకులు క్షీరాభిషేకం చేశారు. సీఏఏ అమలుకు పరచడానికి నోటిఫికేషన్ ఇవ్వవంతో పాటు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కల్గిన లబ్దిదారులకు సిలిండర్‌పై రూ.100లు తగ్గించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశప్రజలకు పీఎం మోదీ సమర్థవంతమైన మేలు చేసే పరిపాలనను అందిస్తున్నారని మూడో సారి ఆయన ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థ, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, మంగు శ్రీనివాస్, అంకం చందుయాదవ్, సగ్గు మోహన్‌రావు, పడిగెం వీరేశం, మెడబోయిన నరేశ్, సాయికృష్ణ, సిద్దిరాజ్, శరత్, లంబ పవన్, బద్దం హరికృష్ణ, సురేంద్ర, బట్టి పవన్, ఉదయ్, శోభన్ బాబు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో మెకానికల్ ఇంజనీర్ల అవశ్యకత



ఏయూలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మనిస్విని

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో వైద్యరంగంలో మెకానికల్ ఇంజనీర్ల పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యుఎస్ఏ మెడ్‌స్టార్ హెల్త్‌రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ రీసెర్చ్ శాస్త్రవేత్త చెన్నోజు మనస్విని పాల్గొని ప్రసంగించారు. వైద్యరంగంలో మెకానికల్ ఇంజనీర్ల అవశ్యకత, విశిష్టతపై ఆమె విద్యార్థులకు వివరించి సవదేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా విభాగాధిపతి మనస్వినిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్‌చలపతి, అధ్యాపకులు సరిత, నీరజ, అరుణ్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, నరేశ్‌కుమార్‌గౌడ్, సస్మితాసింగ్‌తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ



పీఎస్‌లో శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సైదులు

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా పండుగలు నిర్వహించుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో సాయంత్రం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వచ్చే రంజాన్ మాసం, పండుగపై మస్జీదు కమిటీలు, ముస్లిం మత పెద్దలతో చర్చించారు. నెలరోజుల పాటు పవిత్ర రంజాన్ ఉపవాసదీక్షలు నిర్వహిస్తుండటంతో మసీదులు, రంజాన్ రోజు ఈద్గాల వద్ద ఏలాంటి సమస్యలు రాకుండా సహకరించాలని సూచించారు. శాంతి, భద్రతలకు విఘాతం కల్గకుండా పండులను జరుపుకోవాలని సీఐ కోరారు. ఈసమావేశంలో ఎస్ఐలు శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని డ్వాక్రాభవనంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీలు నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. సత్యసాయి ట్రైనింగ్ సెంటర్ నిర్వహకులు ఏలాంటి ఫీజు లేకుండా నిరుద్యోగ యువతీ, యువకులకు బ్యాంకింగ్, ఫైనాన్స్, డీటెయిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ వంటి కోర్సులలో మూడు వారాల పాటే ఉచిత శిక్షణ ఇస్తున్నారు. 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు సత్యసాయి శిక్షణ సంస్థ ద్వారా అందిస్తున్న కోర్సులను నేర్చుకొని ఉపాధి, ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, అంజనేయులు, నస్రీన్‌సుల్తానా, మాజీ వార్డుసభ్యులు రహీముద్దిన్, నాయకులు జంగయ్యయాదవ్, సిరాజుద్దిన్, విష్ణువర్ధన్‌రెడ్డి, డ్వాక్రామహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

**ఘట్‌కేసర్, మార్చి 12, ప్రభాతవార్త:** ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో సీపీఎం మండల కమిటీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించకుండా కప్పి పెట్టడం సరికాదని బిజెపి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజల ఖజానాతో నిండి ఉన్న ఎస్‌బిఐ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి సబిత, కె.చంద్రమోహన్, నాగమణి, ఇనాయత్‌ఖాన్, సునీతదేవి, అనసూర్య, శ్రీనివాస్, బిక్షపతి, స్వప్న, బిందు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్సార్ లా యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త :** శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో రక్తదాన శిబిరంను శ్రీపి.వి.నర్సింహ్మారావు మెమోరియల్ ట్రస్ట్ వారు, నల్సార్ లా యూనివర్సిటీ వారు బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సంయుక్తంగ నిర్వహిస్తున్నట్లు నల్సార్ అధికార వర్గాల వారు పేర్కొన్నారు. శామీర్‌పేటలోని నల్సార్‌లోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో రక్తదాన శిబిరం జరుగుతుందని, దీనిలో నల్సార్ వైస్‌చాన్సలర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, నల్సార్ రిజిస్ట్రార్ ప్రొ.విద్యులతరెడ్డి, శ్రీపివి నర్సింహ్మారావు మెమోరియల్ ట్రస్ట్ నుంచి డాక్టర్ సుధాకిరణ్, పలువురు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటానికి రక్తదాన శిబిరాలు దోహదపడనున్నట్లు, ప్రతి ఏటా నల్సార్‌లో రక్తదాన శిబిరాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం 5గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. దీనిలో నల్సార్ విద్యార్థులు, ప్రొఫెసర్లు, పలువురు పాల్గొననున్నారు.

## శామీర్‌పేట నూతన సిఐ శ్రీనాథ్‌కు సన్మానం



శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్‌గా సాన శ్రీనాథ్ బాధ్యతలు చేపట్టటంతో సన్మానించిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త**
శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా సాన శ్రీనాథ్ బాధ్యతలు చేపట్టటంతో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగ ఆయనను కలిసి సన్మానించారు. మంగళవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఆయనను వారు కలిసి సన్మానించి స్వాగతించారు. దీనిలో మండల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, కె.వైద్యనాథ్, జి.భస్వారెడ్డి, ఎం.వీరేశం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ..అదే విధంగ శామీర్‌పేట పోలీస్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా సాన శ్రీనాథ్ బాధ్యతలు స్వీకరించటంతో ఆయనను శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించి స్వాగతించారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఆయనను కలిసి వారు సన్మానించారు. ఆయన ఇటీవలనే శంషాబాద్ నుంచి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టటం జరిగింది. దీంతో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల పార్టీ నాయకులు కె.కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, మజీద్‌పూర్ ఎంపిటిసి సభ్యులు ఎస్.అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్.రాజు, పలువురు పాల్గొని నూతన సిఐని అభినందించారు. శామీర్‌పేట సిఐగా విధులు నిర్వహించిన నిరంజన్‌రెడ్డి బదిలీ అయ్యారు. దీంతో నూతన సిఐగా సాన శ్రీనాథ్ బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**కొడంగల్, మార్చి 12ప్రభాతవార్త**
విద్యార్దులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్దులకు చక్కటి బోధనతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని దౌల్తాబాద్ మండల పరిధిలోని మాటూర్ గ్రామంలోని యూపిఎస్ పాఠశాల విద్యార్దులు ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా మాటూర్ యూపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా శ్రీనివాస్, ఎంఈఓగా మహేష్, డీఈఓగా శ్రీలత, ఉపాధ్యాయులుగా చైతన్య, అజయ్, విజయ్ తదితరులు వ్యవహరిస్తు తోటి విద్యార్దులకు చక్కటి బోధనతో అలరించారు. విద్యాబోధనలో అనుభూతిని పంచుకొని భవిష్యత్తులో వారికి ఒక ఆసక్తిని ఏర్పరుచుకున్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భీమప్ప, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీలతరాణీ, తేజస్వినిలు మాట్లాడుతు విద్యార్దులు ఏకాగ్రత, పట్టుదలతో చదవి ఉన్నత స్దానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో బోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్దులను హెచ్‌ఎం భీమప్ప, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగ్,డ్రాయింగ్ కిట్ పంపిణీ



బ్యాగ్‌లు అందిస్తున్న ఇన్ఫోసిస్ సిబ్బంది

**దోమ.మార్చి 12 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్వచ్ఛందసంస్థ ఆద్వర్యంలో బ్యాగ్‌లు, డ్రాయింగ్‌కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ పౌండేషన్ అధికారి సుదామూర్తి మాట్లాడుతూ...సంస్థ ఉద్యోగి ముత్యపువంశీతో పాటు గ్రామ యువకుడు కరణం శ్రీకాంత్‌రావు, కరణం క్రిష్ణకాంత్ లు పాఠశాల విద్యార్థులకు వస్తువులు పంపిణీలోఎంతో కృషి ఉందని అన్నారు. పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు బ్యాగ్‌లు, కిట్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్‌యంపిపి మల్లేశం, సంపల్లి మల్లేశం, సంకటి శశిదర్‌రెడ్డి, సుదాకర్‌రెడ్డి, చాకలి నందయ్య, పోరగాళ్ళ అనంతయ్య, గొల్లగోపాల్, లింగయ్య, యాదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యసహకార సంఘం ముద్దెంగూడ గ్రామ కమిటీ ఎన్నిక



నియామక పత్రాన్ని అందజేస్తున్న మత్స్యకారుల సంఘం అధికారి

**షాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :**
మత్స్యసహకార సంఘం ముద్దెంగూడ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం షాబాద్‌లో ముదిరాజ్ భవన్‌లో రాష్ట్ర సహకార ఎన్నికల అధికారి ఓంప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మత్స్యసహకార సంఘం అధ్యక్షులుగా కె.పాండు, గౌరవ అధ్యక్షులుగా ఎన్.మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఎన్.రవి, ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీశైలం, కోశాధికారిగా ఎన్.మల్లేష్, డైరెక్టర్లుగా బి.శ్రీశైలం, బి.దయాకర్, పి.రమేష్, కె.ప్రవీణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు పాండు మాట్లాడుతూ.... మత్స్యకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ఎన్.లింగం, గౌరవ అధ్యక్షులు కె.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పి.మాసయ్య, జిల్లా కార్యదర్శి పి.జంగయ్య, సంఘం నాయకులు పి.నర్సింలు, యాదగిరి, జనార్దన్, మాసయ్య, పోచయ్య, యాదయ్య, సుధాకర్, సురేష్, రాంచంద్రయ్య, జంగయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



ఇన్స్పెక్టర్ కాంతారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :**
షాబాద్ ఇన్స్పెక్టర్‌గా కాంతారెడ్డి బాధ్యతలు చేపట్టడంతో చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చల్లా సంతోష్‌రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగలి చెన్నయ్య,. బాలకృష్ణారెడ్డి, నవీన్‌లు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## యోగ, చిత్రలేఖనం పోటీల్లో రాయికల్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం.

**షాద్‌నగర్, మార్చి 12, (ప్రభాతవార్త) :**
జ్ఞాన భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న ఇబ్రహీంపట్నంలో జరిగిన యోగ, చిత్రలేఖనం పోటీలలో ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగాలో ఏడవ తరగతి చదువుతున్న దినేష్, రాకేష్, చిత్రలేఖనంలో లోకేష్, గౌతమ్‌లు రాణించడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి మంగళవారం పాఠశాల ప్రంగణంలో ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో జ్ఞాన భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరానికి విద్యార్థులను పంపించాలని వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సమ్మేళనానికి బయలుదేరిన బీజేపీ నాయకులు



విజయ సంకల్ప సమ్మేళానానికి బయలుదేరుతున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, మార్చి 12, ప్రభాతవార్త :**
ఎల్బీ స్టేడియంలో చేపట్టిన బీజేపీ పార్టీ విజయ సంకల్ప సమ్మేళనం సభకు కొత్తూర్ మండలం నుంచి బీజేపీ నాయకులు భారీ ఎత్తున్న బయలుదేరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ఎల్బీ స్టేడియంలో చేపట్టిన బీజేపీ పార్టీ విజయసంకల్ప సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటున్నారు. ఈసందర్భంగా బీజేపీ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో విజయసంకల్ప సమ్మేళనం సభకు ఉమ్మడి కొత్తూర్ మండలం, కొత్తూర్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు వెళ్లేందుకు పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ అందే బాబన్న, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దేపల్లి ఆశోక్‌గౌడ్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోకన్వీనర్ అమ్దాపురం నరసింహాగౌడ్, కొత్తూర్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజ్‌చారి బీజేపీ జెండా ఊపి కార్యకర్తలను సభకు తరలి వెళ్లారు. సభకు బయలుదేరి వెళ్లిన వారిలో యువమోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ.రణదీర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, జగన్, రాఘవులు, మంగలి రమేష్, మల్లేష్, శివలింగం, శ్రీశైలం, రాఘవేందర్‌రెడ్డి, నాగని సురేందర్, ప్రవీణ్, బాబునాయక్, నరసింహ, ప్రశాంత్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం



నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

**బోడుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త :**
ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పేద విద్యార్థిని మనీష తల్లిదండ్రులు డి.వెంకటేష్ పద్మ కుటుంబ ఆర్థిక స్థోమత సరిగా లేకపోవడంతో చదువు మధ్యలోనే ఆపేసింది. తనకు నచ్చిన చిత్రలేఖనం, వాల్ పెయింటింగ్‌లో మంచి ప్రావీణ్యత చూపెడుతుండటంతో మిత్రుల ద్వారా విషయం తెలుసుకొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో విద్యార్థిని మనీషాకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమ్మాయి మేయర్, కార్పొరేటర్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కోడె పోచయ్య, ఏంపల్ల అనంతరెడ్డి, దింతిరి హరిశంకర్‌రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బైటింటి ఈశ్వర్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, జావీద్ ఖాన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.